

వారాంతపు సంత రద్దు

భైంసా, మే 12 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ పరిధిలో సోమవారం జరిగే వారాంతపు సంతను రద్దు చేసినట్లుగా భైంసా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలను పురస్కరించుకొని పోలీసు శాఖ పట్టణ పరిధిలో 144 సెక్షన్ విధించిన నేపథ్యంలో వారాంతపు సంతను రద్దు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సంతకు వచ్చే క్రయ, విక్రయదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



• ఈవీఎంలతో తమ పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

» పోలింగ్‌కు సర్వం సిద్ధం » జిల్లాలో 926 పోలింగ్ కేంద్రాలు
» మూడు నియోజకవర్గాలు..7,37,416 మంది ఓటర్లు » ఓటర్లకు సౌకర్యాలు కల్పన
» ప్రజలు స్వేచ్ఛగా.. నిర్భయంగా ఓటేయండి : ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
» గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు: ఎస్పీ జానకి షర్మిల » జిల్లాలో 144 సెక్షన్ అమలు

నేడే పోలింగ్



నిర్మల్ కల్చరల్, మే 12: జిల్లాలో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం కోసం సోమవారం జరిగే ఎన్నిక లకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రి వినియోగంపై అవగాహన కల్పించారు. సోమవారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగియనుంది. జిల్లాలో ఓటింగ్‌శాతం పెంచేందుకు స్వీప్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని చైతన్యపర్చారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. పోలింగ్ సిబ్బంది సాయంత్రానికల్లా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు.

జిల్లాలో 926 పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు మూడు నియోజకవర్గాల్లో 926 పోలింగ్‌కేంద్రాల్లో నిర్వహిస్తారు. మొత్తం 7,37,416మంది ఓటర్లు ఉన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో 2,58,314 మంది ఓటర్లు ఉండగా 1,36,304 మహిళలు, 1,21,991 మంది పురుష ఓటర్లున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో 2,24,523 ఓటర్లు కాగా, 1,09,685 పురుషులు, 1,14,825 మహిళలు ఉన్నారు. ముథోల్ నియోజకవర్గంలో 2,54,579 ఓటర్లు ఉండగా, 1,23,583 పురుషులు, 1,30,978 మహిళా ఓటర్లు ఉన్నారు. నిర్మల్‌లో 306, ఖానాపూర్‌లో 309, ముథోల్‌లో 311 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నుంచి జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపుకార్డును చూపి ఓటు వేసేలా అనుమతించనున్నారు.

సీసీ కెమెరాలు.. పోలీసు బందోబస్తు

సీసీ కెమెరాల నిఘాలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌లో నమూనా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాలతోపాటు జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ విధించారు. ప్రతీ కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. మూడు నియోజకవర్గ పరిధిలో 149 సమస్యాత్మక కేంద్రాలను, నక్సల్స్ ప్రభావిత, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించారు.

ఓటర్లకు సౌకర్యాలు

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సౌకర్యాలు కల్పించారు. తాగునీరు, టెంట్, షామియానా, ఫ్యాన్లు, తదితర ఏర్పాట్లు చేశారు. వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచారు. వికలాంగులకు ర్యాంప్‌లు, వీల్ చైర్లు ఏర్పాటు చేశారు.

• ఈవీఎంలతో ఎన్నికల సిబ్బంది



పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండి

• కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాం. ఫిర్యాదులను సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీలో చేయవచ్చు. ప్రశాంత ఎన్నికలకు ఏర్పాట్లు చేశాం. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాం. వంద శాతం ఓటింగ్ జరిగేందుకు అందరూ సహకరించాలి. 97.81 శాతం ఓటరు గుర్తింపు స్లిప్పులు అందజేశారు.

ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు..

• ఎస్పీ జానకి షర్మిల



జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 1600 మంది పోలీసు బలగాలు విధులు నిర్వహిస్తున్నారు. కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాం. సోషల్ మీడియాలో అసత్యప్రచారాలుచేసే వారిపైనా, అలజడులు సృష్టించే వారిపైనా నిఘా ఉంచాం. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేలా వారిలో భరోసానింపేందుకు పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాం. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి.



పోలింగ్ కేంద్రం వద్ద వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



పాల్గొన్న ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్



ఎన్నికల సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



పోలింగ్ కేంద్రానికి తరలివెళ్తున్న సిబ్బంది

సంక్షిప్త సమాచారం



అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కే. లక్ష్మణ్

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

బాసర, మే 12: బాసర సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మణ్ సందర్శించారు. కుటుంబసభ్యులతో ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ పండితులు ఆశీర్వదించారు.

పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న భక్తులు

సారంగాపూర్, మే12: మండలంలోని అడెల్లి మహా పోచమ్మ దేవాలయం వద్ద ఆదివారం పోచమ్మ తల్లికి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. ఈ ఆలయానికి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్ జిల్లా నుంచి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు కోనేరులో స్నానం చేసి అమ్మవారికి పెరుగన్నంను నైవేద్యంగా సమర్పించారు. మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండడానికి ఆలయ ఇన్‌చార్జి ఈవో రంగు రవి కిషన్ గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారు.



అడెల్లి ఆలయం వద్ద జాతకాన్ని అడిగి తెలుసుకుంటున్న మహిళా భక్తులు



వ్యవసాయ నేపథ్య పోలింగ్ కేంద్రం వద్ద డీఆర్‌డీవో విజయలక్ష్మీ

పోలింగ్ కేంద్రం పరిశీలన

కుంటాల, మే 12 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని లింబా (కే) గ్రామానికి చెందిన పోలింగ్ కేంద్రం టీ మ్యాటిక్ (వ్యవసాయ నేపథ్య పోలింగ్‌స్టేషన్)గా ఎంపికైంది. పోలింగ్‌శాతం పెంచాలన్న ఉద్దేశంతో నియోజకవర్గానికి ఒక పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు డీఆర్‌డీవో విజయలక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఈ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రకృతి సిద్ధంగా దొరికే ఈకో ఫ్రెండ్లీ నీడ, ఓటర్ల కోసం పచ్చదనాన్ని వెల్లివిరిచే విధంగా పందిరి వేసి స్వాగతం పలికేలా పచ్చతోరణాలు ఏర్పాటు చేసి, పక్షులకు ఆహారంగా వరి కుచ్చులను ఏర్పాటు చేసి స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. ప్రజలందరూ స్వచ్ఛందగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో రహీం, ఏపీవో నవీన్, ఆర్‌ఐ అడెల్లు, పంచాయతీ కార్యదర్శి గంగాప్రసాద్‌లు ఉన్నారు.

కోళ్లకు కూలర్ గాలులు!

భైంసా, మే 12: ఎండల తీవ్రత రోజురోజుకూ అధికమవుతున్న నేపథ్యంలో వేడిమికి తాళలేక జిల్లాలోని పలు ప్రాంతాలలో గల చికెన్ సెంటర్లలోని కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఆయా చికెన్ సెంటర్లలలో రోజు పదుల సంఖ్య కోళ్లు చనిపోతున్నాయి. దీంతో చికెన్ సెంటర్ల యాజమానులు కోళ్లను సంరక్షించేందుకు, వ్యాపారపరంగా నష్టపోకుండా ఉండేందుకు గాను కూలర్ గాలులను అందిస్తున్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా పట్టణ పరిధిలోని పలు చికెన్ వ్యాపారులు తమ దుకాణాలలో కోళ్లకు ఉదయం వేళ నుంచి రాత్రి వరకు కూలర్‌లను ఏర్పాటు చేసి చల్లని గాలిని అందిస్తున్నారు. తద్వారా కోళ్ల మృత్యువాత పడడం తగ్గిందని వ్యాపారులు పేర్కొన్నారు.



భైంసాలోని ఓ చికెన్ సెంటర్‌లో కోళ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కూలర్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత

• ఇండో టిబెటన్ బార్డర్ పోలీసు బలగాల బందోబస్తు • కేటీఆర్ రోడ్ షో ఘటనల నేపథ్యంలో అప్రమత్తంగా పోలీసుశాఖ



భైంసాలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షిస్తున్న ఏఎస్పీ



ఎన్నికల బందోబస్తుకు తరలివచ్చిన ఐటీబీ పోలీసు బలగాలు

భైంసా, మే12: మతకల్లోలిత ప్రాంతంగా ముద్ర పడ్డ భైంసాలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. ఐదురోజుల క్రితం భైంసా పట్టణ పరిధిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో సందర్భంగా పలు ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో పోలీసుశాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావీయకుండా ఉండేందుకు గాను ప్రణాళికబద్ధమైన బందోబస్తు చర్యలకు ఉపక్రమించింది. భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, టౌన్ సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. సబ్‌డివిజన్ పరిధిలో మొత్తం 311 పోలింగ్ కేంద్రాలు ఉండగా 52సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయి ఇందులో భైంసా పట్టణ పరిధిలో 42 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 23 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. భైంసాలోని 42 పోలింగ్ కేంద్రాలను నాలుగు జోన్లుగా విభజించి భద్రతా చర్యలు చేపట్టారు. పట్టణ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఇండో టిబెటన్ బార్డర్ పోలీసు బలగాల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. ఒక్కో సమస్యాత్మక పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఎస్‌ఐతో పాటు నలుగురు ఐటీబీ పోలీసులు, నాలుగు మంది సివిల్ కానిస్టేబుళ్లను బందోబస్తు కోసం నియమించారు. వీరితోపాటు జోన్, రూట్లలో పర్యవేక్షణకు ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. పట్టణవాసులందరూ పార్లమెంట్ పోలింగ్‌ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతిఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, సీఐ రాజారెడ్డిలు విజ్ఞప్తి చేశారు.



ఎన్నికల సామగ్రి పంపిణీ పరిశీలిస్తున్న కలెక్టర్

పోలింగ్ సజావుగా నిర్వహించండి

• ఎన్నికల అధికారి ఆశిష్ సంగ్వాన్ • ఎన్నికల సామగ్రి పంపిణీ పరిశీలన

నిర్మల్ కల్చరల్, మే12: పోలింగ్ సిబ్బంది ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. ఆదివారం ఎన్నికల సామగ్రి పంపిణీ సరళిని పరిశీలించారు. నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల పంపిణీ కేంద్రాలు సందర్శించారు. సకాలంలో సిబ్బంది తమ పోలింగ్‌కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఉదయం 5:30కి మాక్ పోలింగ్ నిర్వహించాలని 7గంటలకు పోలింగ్ ప్రారంభించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈవీఎంల పంపిణీ కేంద్రంలో ఎన్నికల వ్యయ పరిశీలకుడు జాదవార్ వివేకానంద్‌తో కలిసి పాల్గొన్నారు. వారివెంట అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు పకడ్బందీగా చర్యలు

నర్సాపూర్(జి), మే 12: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరగనున్న పోలింగ్‌ను పకడ్బందీగా జరిగేలా చూడాలని ఎంపీడీవో పుష్పలత తెలిపారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు. ఉదయం 7నుంచి పోలింగ్ ప్రారంభించాలని, ఎటువంటి చిన్నసంఘటనకు, పొరపాటుకు తావివ్వకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే రిప్లేస్ చేసేందుకు సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కుంటాల, మే12: మండలంలోని అర్లి ఎక్స్ రోడ్డు సమీపంలో వ్యవసాయ పొలిమేరల్లో 50-55 ఏళ్ల గల ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై రజనీకాంత్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం అర్లిఎక్స్ రోడ్డు సమీపంలో పెట్రోల్ బంక్ వెనుకాల ఖాళీ స్థలంలో అక్కడి యువకులు క్రికెట్ ఆడేందుకు వెళ్లారు. క్రికెట్ ఆడుతున్న సమయంలో బంతి అటువైపు వెళ్లింది. బంతి తీసుకరావడానికి వెళ్లిన యువకుడికి మృతదేహం కనిపించడంతో స్థానికులకు తెలిపాడు. పలువురు అక్కడికి చేరుకొని ఆచూకీ కోసం చుట్టుపక్కల వారిని సంప్రదించినా ఆచూకీ లభించలేదు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు పసుపురంగు షర్టు, నల్లటి ప్యాంటు ధరించి ఉన్నాడు. ఎండ తీవ్రతకు ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం ఆ వ్యక్తి షర్టు తీసేసి ఆయన కాళ్ల మధ్య పెట్టుకొని చెట్టుకింద సేదతీరేందుకు వచ్చి ఉంటాడని, ఉష్ణోగ్రత అధికమవడంతో అస్వస్థతకు గురై మృతిచెంది ఉంటాడని పలువురు భావిస్తున్నారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహానికి పంచనామ నిమిత్తం భైంసా ఆసుపత్రికి తరలించారు.



పూజల్లో పాల్గొన్న శ్రీహరిరావు

మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

లక్ష్మణచాంద, మే12: మండలకేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ రెండోవార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మార్కండేయుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మార్కండేయుడిని దర్శించుకున్న బీజేపీ నాయకులు

ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు మార్కండేయుడిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయిండ్ల భూపాల్ రెడ్డి, అడ్వాల రమేష్, సురకంటి ముత్యంరెడ్డి, నూతికాడి రాజారెడ్డి, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆఖరి రోజు ప్రలోభాల ఎర!

● రూ.500 చొప్పున పంపిణీ చేసినట్లు ఆరోపణలు ● అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన పార్టీ మెజార్టీ తగ్గించే వ్యూహం

నిర్మల్, మే 12 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఆదివారం ప్రలోభాల ఎరకు తెరలేపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా మందు, మద్యం, మాంసం సహా డబ్బులు పంపిణీ చేసిన పార్టీలు పార్లమెంట్ ఎన్నికల విషయంలో మాత్రం ఆ స్థాయిలో పెద్దగా ఖర్చు చేయలేవు. అయితే నేడు జరగనున్న పార్లమెంట్ పోలింగ్‌కు ముందు ఆదివారం ఓ ప్రధాన రాజకీయ పార్టీ నిర్మల్ జిల్లాకేంద్రంలో డబ్బుల పంపిణీ తెర లేపింది. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్కో ఓటుకు రూ. వెయ్యి ఇచ్చిన రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో విచిత్రంగా ఇంటికి రూ.500 రూపాయల చొప్పున పంపిణీ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. గత ఎన్నికల్లో మూడు రాజకీయ పార్టీలు డబ్బులు పంపిణీ చేయగా.. ఈసారి ఒక్క పార్టీ మాత్రమే ఈ ప్రలోభాలకు దిగింది. ఓటు లెక్కన కాకుండా ఇంటి యజమానుల లెక్కన ఒక్కో ఇంటికి రూ.500 మాత్రమే ఇచ్చిన ఓట్లు అడిగినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా నిర్మల్ పట్టణంలోని ఓల్డ్ సిటీ ప్రాంతంలో ఓటర్లకు టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన రాజకీయపార్టీ మెజార్టీ తగ్గించాలన్న ఆలోచనతో ప్రధాన రాజకీయ పార్టీ ఈ ప్రలోభాల ఎరను ఎంచుకున్నట్లు తెలు స్తోంది. అయితే ఇంటికి రూ.500 పంపిణీ చేయడంపై గృహ యజమానులు తీవ్ర ఆరోపణలకు దిగుతున్నారు. ఇవ్వకపోయినా మంచిదే కానీ మరి ఇంత దారుణంగా ఇంటికి 500లు ఇవ్వడంపై భిన్న రకాలుగా మాట్లాడుతున్నారు. కొందరు ముఖం మీదనే ఇచ్చే రూ.500 తిరిగి వాళ్లకే ఇచ్చేసినట్లు కూడా తెలుస్తోంది. కాగా రెండు రాజకీయ పార్టీలు ముఖ్య కార్యకర్తలు, నాయకులకు విందు వినోదాల కోసం వార్డుకు రూ.10 వేల చొప్పున ఇచ్చినట్లు సమాచారం. అయితే భారీ ఎత్తున ప్రతీ ఇంటికి మద్యం క్వార్టర్లు పంపిణీ జరగలేదు. క్రియాశీల కార్యకర్తల కోసం మాత్రమే మందు, విందు పార్టీలు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో అసలు మందు, మాంసం, డబ్బుల పంపిణీ ఐదు శాతం కూడా లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



ఎన్నికల నిర్వహణకు

పటిష్ఠ పోలీసు బందోబస్తు

● జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు ● 48 గంటలు కీలకం ● ఫిర్యాదులకు సి విజిల్, 1950 నెంబర్
● కోటీ 60 లక్షల నగదు, 16.94 లక్షల లిక్కర్ స్వాధీనం ● 503 వ్యక్తుల బైండోవర్: ఎస్పీ జానకీ షర్మిల

నిర్మల్ కల్చరల్, మే 12: నిర్మల్ జిల్లాలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ పోలీసు భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ జానకిషర్మిల తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా 1600మంది పోలీసు బలగాలను నియమించామన్నారు. పోలింగ్ ముగియడానికి ముందు 48గంటలు కీలకమన్నారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ విధించినట్లు చెప్పారు. ఎస్‌హెచ్‌వోలు తమ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి అక్రమరవాణా జరుగకుండా చూడాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు స్థానికంగా ఉండకుండా చూడాలన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి పాటించాలని కోరారు. ఫిర్యాదులు చేయడానికి సి విజిల్‌తోపాటు 1950 నెంబర్ ఏర్పాటు చేసినట్లు స్పష్టంచేశారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు, సోషల్ మీడియాపై 24 గంటల నిఘా ఉంటుందన్నారు. అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలుంటాయన్నారు. ఎన్నికల కోడ్ అమలు నుంచి ఇప్పటి వరకు



ఎస్పీ జానకి షర్మిల

కోటీ 60లక్షల 76వేల 610నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. 3151.70 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని, 503 వ్యక్తులను బైండోవర్ చేసి కేసు నమోదు చేసినట్లు వివరించారు. 7 గంజాయి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 15,850 కిలోల పీడీఎస్ బియ్యం, 220 చీరలు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన

జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేం ద్రాలను ఎస్పీ జానకిషర్మిల ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విధులు నిర్వహి ంచే పోలీసుసిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రశాంత, స్వేచ్ఛాయుత వా తావరణంలో ఎన్నికల నిర్వహణ ధ్యేయంగా పోలీసుశాఖ పనిచేయాలని ఆదేశించారు. సిబ్బందికి అవగాహన కల్పించారు. అలసత్వం ప్రదర్శించవద్దని ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడకుండా చూడాలన్నారు. డీఆర్సీకి చేరే వరకు ఈవీ ఎంలను వదిలి వెళ్లరాదన్నారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటుచేసి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. వాహనాలు పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకురావద్దని వారిపై చర్యకు ఆదేశించారు. మొబైల్ కేంద్రంలోకి తీసుకెళ్లకుండా చూడాలని సూచించారు.



రేషన్ దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజలు

రేషన్‌షాపు ఎదుట లబ్ధిదారుల ఆందోళన

పెంబి, మే 12: మండలంలోని శెట్‌పల్లి రేషన్‌డీలర్ బియ్యం పంపిణీలో జాప్యం చేస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నాడంటూ లబ్ధిదారులు ఆదివారం రేషన్ దుకాణం ఎదుట ఆందోళనకు దిగారు. డీలర్ మల్లేష్ ప్రతీనెల 2 -3 రోజులు బియ్యం పంపిణీ చేస్తున్నాడని, తర్వాత రేషన్‌షాపునకు వెళ్తే బియ్యం లేవంటూ తిరిగి పంపిస్తున్నాడని లబ్ధిదారులు మండిపడ్డారు. కొందరి నుంచి బయోమెట్రిక్ తీసుకున్నా బియ్యం పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గత కొన్ని నెలల క్రితం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా నామమాత్రంగా విచారణచేయడంతో ఫలితం లేకపోయిందన్నారు. లబ్ధిదారుల ఫిర్యాదు మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ పంచపూల రేషన్‌షాపును సందర్శించి రికార్డులు తనిఖీచేసి అవకతవకలను గుర్తించారు. డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



విచారణ చేపడుతున్న డీటీ



భద్రతా సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్సై సల్లా శ్రీకాంత్

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

లక్ష్మణచాంద, మే12: ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగటం కోసం స్థానిక ప్రజలు సహకరించాలని, ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ జానకి, ఎస్సై సల్లా శ్రీకాంత్ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించిన, అల్లర్లకు పాల్పడిన ఇండియన్ పీనల్‌కోడ్ ప్రకారం కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు. కాబట్టి యువకులు అనవసరంగా కేసుల పాలై తమ భవిష్యత్తును అందకారం చేసుకోవద్దని హితవు పలికారు.

● పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్నికల కోసం ఏర్పాట్లను పకడ్బందీగా చేశారు. ఎన్నికల సామాగ్రితోపాటు సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రం వరకు చేరవేశారు. మండలంలో 31 పోలింగ్ కేంద్రాలుండగా 24,105 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 11,157 మహిళల ఓట్లు 12,947, ఇతరులు లేదా ఇతరులు ఒకరు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కోసం 124 మంది సిబ్బందిని, భద్రత కోసం 50 మంది సిబ్బందిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

● ముథోల్ నియోజకవర్గంలో 2,54,579 మంది ఓటర్లు ● 311 పోలింగ్ కేంద్రాలు ● 4వేల మంది ఎన్నికల సిబ్బంది
● పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది ● నిర్వహణ వ్యవస్థను పర్యవేక్షించిన కలెక్టర్ ● బందోబస్తుపై సూచనలిచ్చిన ఎస్పీ

ముథోల్, మే12: ముథోల్ నియోజకవర్గ పరిధిలోని సోమవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్రణాళికాబద్ధమైన చర్యలతో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించారు. ఆదివారం ముథోల్‌లోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ నిర్వహణ వ్యవస్థకు చెందిన సామగ్రిని ఎన్నికల సిబ్బందికి అధికార యంత్రాంగం అందజేశారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 31కౌంటర్లను ఏర్పాటుచేశారు. సెక్టార్ అధికారులు రూట్ల వారీగా ఎన్నికల సామాగ్రిని, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు చేరవేశారు. ఓటింగ్ కోసం ముథోల్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు కలుపుకొని మొత్తం 311 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశారు. మొత్తం 2,54,579 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ నిర్వహణ కోసం 1518 ఎన్నికల సిబ్బందిని నియమించారు. ఇందులో 31మంది సెక్టోరియల్ అధికారులు, 31 మంది రూట్ అధికారులు, 377 మంది ప్రెసిడింగ్ అధికారులు, 377 మంది అసిస్టెంట్ ప్రెసిడింగ్ అధికారులు, 754 మంది అదనపు పోలింగ్ అధికారులు, 150 మంది వీడియో గ్రాఫర్లు, మైక్రో అబ్జర్వర్లు, వీవీటీ, ఎంసీసీ, టీంలతో పాటు అలాగే 700ల మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు. 31 రూట్లుగా విభజించి ఒక్కో రూట్‌కు ఒక్కో సెక్టార్ ఆఫీసర్‌ను నియమించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ప్రెసిడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రెసిడింగ్ అధికారి, ఇద్దరు అదనపు పోలింగ్ సిబ్బంది, ఒక వెబ్ కాస్టర్ విధులు నిర్వహించనున్నారు. ఎన్నికలకు మొత్తం 311 ఓటింగ్ యంత్రాలను వినియోగించనున్నారు. ఆదివారం ఉదయం వేళలో ముథోల్ నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల అధికారి కోమల్ రెడ్డి నేతృత్వంలో ముథోల్‌ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో విధులు నిర్వహించేందుకు వచ్చిన ఎన్నికల సిబ్బంది పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సామగ్రి అందించి రూట్ల వారీగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించారు. పోలింగ్ సిబ్బందిని, ఈవీఎంలను తరలించేందుకు బస్సులను ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు వచ్చి పోలీసు సిబ్బందితో మాట్లాడారు. బందోబస్తు గురించి పలు వివరాలను భైంసా అడిషనల్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌కు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహా, సూచనలిచ్చారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముథోల్‌లో పర్యటించారు. డిస్ట్రిబ్యూటర్ కేంద్రంలో ఎన్నికల సామగ్రిని పంపిణీ, సిబ్బంది తరలింపు వ్యవస్థను పర్యవేక్షించారు. నిర్వహణ వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



ముథోల్‌లో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్



ఎన్నికల సామాగ్రి తీసుకుంటున్న సిబ్బంది



ఈవీఎంలను, ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు ఏర్పాటు చేసిన బస్సులు





బెల్లూరిలో గాలివానకు లేచిపోయిన ఇండ్ల పైకప్పులు



బెల్లూరిలో గాలివానకు విరిగి పడిపోయిన చెట్టు



పిడుగుపాటుకు గురై రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు

ఆదిలాబాద్ జిల్లాలో అకాలవర్షం

● జైనథ్ మండలంలో ఉరుములు మెరుపులతో గాలివాన బీభత్సవం ● గిమ్మాలో పిడుగుపాటుకు ఒకరి మృతి.. పలువురికి గాయాలు
● పలుచోట్ల విరిగిపోయిన చెట్లు, ఇళ్ల పైకప్పులు ● బెల్లూరిలో తెగిపోయిన 33/11 కేవీ విద్యుత్ వైర్లు
● భీంపూర్ మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం ● వాహన రాకపోకలకు అంతరాయం



మామిడిపెల్లి కిరణ్ (ఫైల్)

ఆదిలాబాద్, మే 12(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన అకాలవర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడి భగభగలు కనిపించినా.. మధ్యాహ్నం 3గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఎలాంటి పంట నష్టం జరుగకపోయినా.. జైనథ్ మండలం గిమ్మా గ్రామానికి చెందిన మామిడిపెల్లి కిరణ్(38) పిడుగుపాటుతో మృతి చెందగా.. కోల భోజన్న ఎంపీటీసీ, కూరెల్లి టిల్లు, కొండ రమేష్, మంగ సంటెన్నలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 41.3 డిగ్రీలు కాగా, కనిష్ఠంగా 29.2 డిగ్రీలుగా నమోదైంది. అత్యధికంగా బీంపూర్ మండలంలో 43.3, ఆదిలాబాద్ అర్బన్‌లో 42.5, మావలలో 42.0, బేలలో 41.4, నేరడిగొండలో 40.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, జిల్లాలో గత నాలుగైదు రోజులుగా భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

జైనథ్: మండలంలోని బెల్లూరిగూడ, మాకోడ, బోరజ్, జైనథ్, నిరాల తదితర గ్రామాలతో పాటు మండలంలోని గిమ్మా గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన గాలి వాన, వర్షం ఆదివారం సాయంత్రం కురిసింది. దీంతో మండలంలోని గిమ్మా గ్రామంలోని నర్సరీ పనులు వాటి పరిశీలనకు వెళ్లిన రైతు కూలీలు, నాయకుల పై పిడుగుపడడంతో గ్రామానికి చెందిన వీరిని ప్రైవేట్ వాహనాల్లో చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఇందులో మామిడిపెల్లి కిరణ్(38) రిమ్స్‌లో చికిత్స పొందుతు మృతి చెందగా కోలభోజన్న(36) కూరెల్లిటిల్లు, కొండరమేష్, మంగసంటెన్నలు పిడుగు పాటుకు తీవ్ర గాయాలై ఆదిలాబాద్ ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాలివాన బీభత్సవంతో జైనథ్ మండలంలోని బెల్లూరి గ్రామంలో 33/11 కేవీ కరెంట్ తీగలు తెగిపడిపోగా ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. అదే గ్రామంలో గాలివానకు చెట్లువిరిగి కింద పడిపోయాయి. దీంతో జైనథ్ మండలంలోని బోరజ్ గ్రామంలో ఒక మేస్తరు వర్షం కురిసింది.

భీంపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం గాలి వాన బీభత్సం సృష్టించింది. గూట్‌డి, కరంజి(టి), అంతర్‌గాం, అర్లి(టి), నిపాని, పిప్పల్‌కోటి, సహా పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఇందూర్‌పల్లి వద్ద తీవ్రమైన గాలులకు రోడ్ల పక్కన ఉన్న భారీ చెట్లు నేలకూలాయి. దీంతో ఈ రూట్‌లో వచ్చిపోయే ఆర్టీసీ బస్సులు, వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. ఆర్టీసీ సిబ్బంది, స్థానికులు కలిసి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. యాసంగి జొన్న, తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు చెబుతున్నారు.



భీంపూర్ మండలం అంతర్‌గాంలో దిగంబర్ అనే యువ రైతుకు చెందిన వర్షానికి దెబ్బతిన్న జొన్న పంట



భీంపూర్ మండలం ఇందూర్‌పల్లి వద్ద విరిగిన చెట్లను తొలగిస్తున్న ఆర్టీసీ సిబ్బంది, స్థానికులు



అర్లి(టి)లో ఇంటిపైకప్పులు కూలిన దృశ్యం



అంతర్‌గాంలో జోరుగా కురుస్తున్న వర్షం

ఎన్నికల విధులకు తరలిన అధికారులు



ఈవీఎంలతో వెళుతున్న అధికారులు

బోథ్, మే12: బోథ్ నియోజక వర్గంలోని పలు గ్రామాల్లోని ఎన్నికలు నిర్వహించేందుకు ఆదివారం ఉద్యోగులు తరలివెళ్లారు. 35రూట్‌లో 306 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 2774 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే నియోజక వర్గంలో 38 గ్రామాలు సమస్య సాత్మక గ్రామాలు ఉండగా, ఆయా గ్రామాల్లో విధులు నిర్వహించేందుకు పోలీసు బలగాలను పెంచారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఒక 143 ఫ్లైట్ ఆర్టీసీ వాహనాలను సిద్ధం చేశారు. 19 ఆర్టీసీ బస్సులు 40 జీపులు, 44 మినీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. భారీ సంఖ్యలో వాహనాల ఏర్పాటు చేసి వచ్చిన సిబ్బందికి అల్పాహారంతో పాటు భోజన సిబ్బందికి మంచి నీటి వసతిని కల్పించారు. విధుల్లోకి వెళ్లిన సిబ్బందికి తిరుగు ప్రయాణంలో సైతం వాహనాలను ఏర్పాటు చేస్తామని అధికారులు సిబ్బందికి వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు వ్యాధులకు సంబంధించిన ట్యాబ్‌లెట్లను సైతం అందించారు. డాక్టర్ నవీన్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి వైద్య పరీక్షలు చేశారు.

ఈవీఎం పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

బోథ్, మే12: బోథ్ నియోజకవర్గ కేంద్రం నుంచి 306 కేంద్రాలకు పంపిణీచేస్తున్న ఈవీఎంల కేంద్రాన్ని ఆదివారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈసందర్భంగా ఈవీఎంల తరలింపు విషయమై అక్కడే ఉన్న నియోజకవర్గ ఎన్నికల అధికారి ఖుష్బుగుప్తను అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంతాలకు వెళ్లే విధంగా ఉద్యోగులకు వాహనాలను ఏర్పాటు చేయాలని కోరగా రిటర్నింగ్ అధికారి 1నుంచి 13పోలింగ్ బూత్‌లు భీంపూర్ మండలంలో ఉన్నాయని మొదట వారికి వాహనాలను ఏర్పాటు చేస్తామన్నారు. వారివెంట స్థానిక తహసీల్దార్ సుభాష్ చంద్రతో పాటు ఎలక్షన్ డ్యూటీ సూరజ్‌రావులు ఉన్నారు.

ఓటు హక్కును కోల్పోయిన డ్రైవర్లు

బోథ్, మే12: ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్తున్న పలు వాహనాలు డ్రైవర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నామని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక రోజు ముందుగా ఓటు వేసి విధుల్లోకి వెళ్లమని ఈసారి ఓటు హక్కు కల్పించలేదని తెలిపారు. బ్యాలెట్లు వేసే అవకాశం కూడా లేదని వివరించడంతో డ్రైవర్లు ఆందోళనకు గురయ్యారు.

ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇంద్రవెల్లి, మే12: ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన నాయకుడి కోసం మీ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుశీల, మైసం లక్ష్మణ్, ఆయా గ్రామ పంచాయతీల అధికారులు, బీఎల్‌వోలు, తదితరులు ఉన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఇంద్రవెల్లి, మే 12: లోక్‌సభ స్థానానికి జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు తహసీల్దార్ ప్రవీన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల్లో 32వేల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, నీటి వసతి, వైద్యసిబ్బంది ఉంచాలని పేర్కొన్నారు.

ఘనంగా నర్సింగ్ డే



ఆసిఫాబాద్‌లో నర్సింగ్ డేలో పాల్గొన్న నర్సులు

ఆసిఫాబాద్, మే 12: ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నర్సింగ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెరోనిక, హెడ్ నర్సు సుప్రజ, కుసుమ, కవిత, సునీత, స్రవంతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల కలెక్టరేట్: మంచిర్యాలజిల్లాకేంద్రంలోని బర్త్‌రూట్ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి వైద్యురాలు శృతిగోలి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో నర్సులు పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత

మందమర్రిటౌన్, మే 12: పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన ఇటికాల మల్లేష్ పక్షవాతం వచ్చి మంచానికే పరిమితయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు సుందిళ్ల రాజయ్య, సిరిపురం మల్లయ్య, సమ్మిరెడ్డి, భాషా, చిలుముల శ్రీనివాస్, చందర్ ఆదివారం మల్లేష్‌ను పరామర్శించారు. మల్లేష్ ఇటు ఇటు వెళ్లేందుకు వీలుండే రూ.15వేల విలువగలవీల్‌ఛైర్‌ను అందజేశారు. అలాగే కుటుంబ పోషణకు రూ.5వేల ఆర్థికసహాయం అందించారు. ఆర్థికసహాయం చేసిన స్నేహితులను కాలనీ వాసులు అభినందించారు.

పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మే 12: లోక్‌సభ ఎన్నికలలో భాగంగా సోమవారం జరగనున్న పోలింగ్ కార్యక్రమానికి సంబంధించి ప్రతిఅంశంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లాఎన్నికల అధి కారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆది వారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో పోలింగ్ నమోదు, సమాచారాన్ని సేకరించి ఆన్ లైన్‌లో నమోదు చేసే ప్రక్రియపై కంప్యూటర్ ఆపరేటర్లు, అధికా రులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కార్యక్రమంలో ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ శాతాన్ని సెక్టార్ అధి కారుల వద్ద నుంచి ప్రతి రెండు గంటలకు నమోదైన ఓటర్ల వివరాలు సేకరించాలన్నారు. నియోజకవర్గానికి ఒక జిల్లాస్థాయి అధికారి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒక ఆపరేటర్ 3/4సెక్టార్ అధికారుల నుంచి పోలింగ్ శాతాన్ని సేకరించాలన్నారు.

పోలింగ్ రోజు ఉదయం 9నుంచి 11 గంటలకు, మధ్యాహ్నం 1నుంచి 3గంటలకు, 4గంటలకు వివరాలు సేకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఇన్ చార్జిలుగా వ్యవహరించే జిల్లాస్థాయి అధికారులు ఈప్రక్రియను పర్యవే క్షించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారి అనీల్‌కుమార్, జిల్లా ఆడిట్ అధికారి, ఎన్నికల విభాగం తహసీల్దార్ మధుకర్, ఈ-డిస్ట్రిక్ మేనేజర్ గౌతంరాజ్, నాయబ్ తహసీల్దార్ జితేందర్, ఎస్ఐసీ ఇన్‌చార్జి శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ



ఆసిఫాబాద్ బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

ఆసిఫాబాద్, మే 12: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రయాణికులకు సరిపడ బస్సులు లేకపోవడంతో దూరప్రాంతాలకువెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయా ణికులు గంటల తరబడి వేచి చూశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ బస్సులన్నీ పోలింగ్ సిబ్బందిని తరలించేం దుకు ఉపయోగించారు. దీంతో కొన్ని బస్సులు మాత్రమే షెడ్యూల్ ప్రకారం నడవగా అవి సరిపోకపోవడంతో ప్రయాణి కులు ఇబ్బందులుపడ్డారు.



ఎన్నికల డ్యూటీలను ప్లేడేలుగా పరిగణించాలి

శ్రీరాంపూర్, మే 12: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈనెల 10నుంచి 13వతేదీ వరకు సెక్యూరిటీ సిబ్బందిచేసే డ్యూటీలను ప్లేడేలుగా పరిగణించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిసారి ఎన్నికల సందర్భంగా వారితో పనిచేయించుకొని ప్లేడేలు ఇవ్వడం లేదన్నారు. ఆన్‌డ్యూటీగా పరిగణించకుండా కేవలం స్పెషల్‌లీవ్‌గా అమలు చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పైగా 8 గంటల డ్యూటీకి బదులు వేరే ప్రాంతంలో పనిచేయడం వలన 24గంటలు అక్కడే ఉండాల్సి వస్తోందన్నారు. వేతనం మాత్రమే చెల్లిస్తున్నట్లు తెలిపారు. టీఏ, డీఏలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కలుగజేయడం లేదన్నారు. వెంటనే ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ ప్లేడేలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని, లేనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

సిర్పూర్(టి)/చింతలమానేపల్లి/పెంచికలపేట/బెజ్జూరు/కెరమెరి/సిర్పూర్(యు)/దహెగాం, మే 12: మండలాల్లోని పోలింగ్‌కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. కొన్ని మండలాల్లో ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రం-123ని మోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్‌కేంద్రాన్ని ఆదివారం జిల్లానోడల్ అధికారి భిక్షపతిగౌడ్, ఏఎస్పీ,అధికారులు సందర్శించారు. అలాగే మండలంలోని 29పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ నిర్వహణకు సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు.

చింతలమానేపల్లి మండలంలో మొత్తం 33 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో ఒకటి బాలాజీ అనుకోడ గ్రామంలోని మోడల్ పోలింగ్ కేంద్రంను ఏర్పాటుచేసినట్లు అధికారులు వెల్లడించారు. బాలాజీ అనుకోడలో మహిళా నిర్వహక పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాలను డీపీవో భిక్షపతిగౌడ్, డీఎల్‌పీవో సురేష్ సందర్శించారు.

పెంచికలపేట మండలంలోని 19పోలింగ్ స్టేషన్లలుండగా ప్రజాఅవసరాల కోసం మరో రెండు పోలింగ్ స్టేషన్లను జైహింద్‌పూర్, నందిగాం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని అన్ని పోలింగ్‌కేంద్రాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

బెజ్జూరు మండలంలో మొత్తం 38పోలింగ్ కేంద్రాలు ఉండగా ఒక్కోకేంద్రానికి నలుగురు సిబ్బంది, ఆరురూట్లలో ఆరుగురు రూట్ అధికారులను నియమించారు. మండలంలో 23,884మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ భూమేశ్వర్ పేర్కొన్నారు.

కెరమెరి మండలంలో గతంలో 30 పోలింగ్ కేంద్రాలు ఉండగా అధికారులు వాటిని 41కి పెంచారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి అయిదుగురు ఎన్నికల సిబ్బందిని నియమించారు.

సిర్పూర్(యు) మండలంలో ఆదివారం సాయంత్రం ఆయా పోలింగ్‌కేంద్రాలకు ఎన్నికల సిబ్బందికి చేరుకున్నారు. మండలంలో మొత్తం 23పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

దహెగాం మండలంలో సోమవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల కోసం అధికారులు పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఈవీఎంలను తరలించారు. మండలంలోని ఇట్యాల 254పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ స్టేషన్‌గా ఎంపిక చేసిన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలో మొత్తం 26078 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. గతంలో 30 పోలింగ్ కేంద్రాలు ఉండగా అధికారులు వాటిని 41కి పెంచారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి అయిదుగురు ఎన్నికల సిబ్బందిని వినియోగించుకోనున్నారు.



చింతలమానేపల్లిలో మహిళా నిర్వాహక పోలింగ్ కేంద్రం



చింతలమానేపల్లిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం



సిర్పూర్(టి)లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం

andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.3, కనిష్ఠం 29.2

ఆంధ్రజ్యోతి

ఆదిలాబాద్ జిల్లా వార్తలు

3

సోమవారం 13 మే 2024

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలిలా..

నియోజక వర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
1. సిర్పూర్(01)	1,14,522	1,14,567	12	2,29,101
2. ఆసిఫాబాద్ (05)	1,12,788	1,14,404	16	2,27,208
3. ఖానాపూర్ (06)	1,09,685	1,14,825	13	2,24,523
4. ఆదిలాబాద్ (07)	1,19,848	1,25,283	06	2,45,137
5. బోథ్ (08)	1,02,458	1,08,852	03	2,11,313
6. నిర్మల్ (09)	1,21,991	1,36,304	19	2,58,314
7. ముథోల్(010)	1,23,583	1,30,978	18	2,54,579
మొత్తం	8,04,875	8,45,213	87	16,50,175



● ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది



● ఏర్పాట్లపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

నేడే.. పోలింగ్

- జిల్లాలో లోక్‌సభ ఎన్నికలకు సర్వంసిద్ధం
- ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 2,200 పోలింగ్ స్టేషన్లు
- ఎండల తీవ్రతతో పోలింగ్ సమయం గంట వరకు పెంపు
- ఓటర్ల మద్దతుపై సర్వత్రా ఉత్కంఠ
- జిల్లాలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంపై పోలీసుల ప్రత్యేక నిఘా
- ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో మొదలైన హైటెన్షన్
- పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లను చేసిన జిల్లా అధికార యంత్రాంగం

సర్వీస్ ఓటర్ల వివరాలు

నియోజక వర్గం	ఓటర్లు
సిర్పూర్	307
ఆసిఫాబాద్	119
ఖానాపూర్	432
ఆదిలాబాద్	246
బోథ్	575
నిర్మల్	249
ముథోల్	291
మొత్తం	2,219

ఆదిలాబాద్, మే 12(ఆంధ్రజ్యోతి): 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధమయ్యింది. ఇన్నాళ్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన లోక్‌సభ ఎన్నికల కీలక పోలింగ్ ఘట్టం రానే వచ్చింది. సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇప్పటికే పోలింగ్ చీటీలను పంపిణీ చేసిన అధికారులు.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఈవీఎం, వీవీ ప్యాట్‌లను పరిశీలించి సిబ్బందికి అందజేశారు. జిల్లాకేంద్రంలోని టీటీడీసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. మొత్తం 2646 బ్యాలెట్ యూనిట్స్, మరో 2646 కంట్రోల్ యూనిట్స్, 2934 వీవీ ప్యాట్స్‌ను సరఫరా చేశారు. అనంతరం ఎన్నికల సిబ్బందిని ప్రత్యేక వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఆదివారం సాయంత్రమే ఎన్నికల సిబ్బంది ఆధీనంలోకి తీసుకున్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేవిధంగా అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టింది. దివ్యాంగులు, గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌కు అవకాశం ఉండగా.. ఎండల తీవ్రత కారణంగా ఈ సారి ఎన్నికల కమిషన్ సాయంత్రం 6గంటల వరకు గడువు సమయాన్ని పెంచింది. ఎప్పటికప్పుడు పోలింగ్‌ను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. ప్రతీ 2గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని వెల్లడించనున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు, నిఘా బృందాలతో భద్రత చర్యలు చేపట్టారు. మొత్తానికి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ సిద్ధమయ్యాయి. ఇప్పటికే 15,293 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండిపోతున్న ఎండల తీవ్రతతో పోలింగ్ శాతంపై ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. ఉదయం 8గంటలకే భానుడు భగభగ మండి పోవడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మొత్తానికి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను పూర్తి చేసింది.

పోలింగ్ సమయం గంట పెంపు

ప్రస్తుతం ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని అదనంగా మరో గంట పాటు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉదయం 7గంటల నుంచి 5గంటల వరకు పోలింగ్ సమయం ఉండేది. కానీ ఈ సారి ఎండల తీవ్రత కారణంగా ఉదయం 7గంటల నుంచి 6గంటల వరకు పోలింగ్‌ను నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాలలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ సమయం కాగా.. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే పోలింగ్ జరుగనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.



ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో ఎన్నికల ఏర్పాట్లు ఇలా..

పోటీ చేస్తున్న అభ్యర్థులు : 12 మంది
మొత్తం ఓటర్లు : 16,50,175
పురుషులు : 8లక్షల 4వేల 875
మహిళలు : 8లక్షల 45వేల 213
ఇతరులు : 87
పోలింగ్ కేంద్రాలు : 2,200
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు : 143
మావోయిస్టు ప్రభావిత కేంద్రాలు : 74
ఆదర్శ పోలింగ్ కేంద్రాలు : 10
మహిళల పోలింగ్ కేంద్రాలు : 10
మొత్తం పోలింగ్ సిబ్బంది : 10548
బ్యాలెట్ యూనిట్స్ : 2,646
కంట్రోల్ యూనిట్స్ : 2,646
వీవీప్యాట్స్ : 2,934

16,50,175 మంది ఓటర్లు

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 16 లక్షల 50వేల 175 మంది ఓటర్లు కాగా, సర్వీస్ ఓటర్లతో కలుపుకుని 16లక్షల 52వేల 394 ఓటర్లు ఉన్నారు. మొత్తం 2200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటర్ జాబితాలో పేరున్న వారంతా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ చీటి లేకున్నా.. 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపుకార్డుతో ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు 10,548 మంది సిబ్బందిని నియమించారు. సమస్యాత్మక ప్రాంత పోలింగ్ కేంద్రాలలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని తరలించారు. ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రం ముందు ఓటర్లు సేద తీరేందుకు అవసర మైన ఏర్పాట్లు చేస్తున్నారు. అసలే వేసవికాలం కావడంతో తాగునీటిని అందుబాటులో ఉంచారు. ప్రధానంగా ఆదర్శ, మహిళ పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు.

గట్టి బందోబస్తు

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 87 రూట్లలో గట్టి నిఘాను సారించారు. ఇప్పటికే ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రకటించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్లలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర బలగాలతో గట్టి నిఘాను సారిస్తున్నారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లను చేశారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి డబ్బు, మద్యం ఇతర బహుమతి వస్తువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంక్‌పెన్స్, మంటలను కలిగించే వస్తువులను అనుమతించరు. ఎన్నికల విధుల్లో 27 సెక్షన్ల కేంద్ర బలగాలు, 15 సెక్షన్ల స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాల్గొంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సుమారుగా 1500 మంది పోలీసులు, కేంద్ర బలగాలు, బెటాలియన్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్లు ఎస్పీ గౌస్‌ఆలం తెలిపారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక నిఘాను సారిస్తున్నారు.

మద్దతు ఎవరికో?!

లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు అన్ని పార్టీలకు జై కొడుతున్నా.. చివరకు ఎవరికి మద్దతుగా నిలుస్తారో? అంతుచిక్కడం లేదు. ఇప్పటికే ప్రచారపర్వం ముగిసి పోవడంతో ఇక ఓటర్ల తీర్పుపైనే సర్వత్రా ఉత్కంఠ రేపుతుంది. ఇన్నాళ్లు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వివిధ రకాల ప్రయత్నాలు చేసిన అభ్యర్థుల గుండెల్లో గుబులు మొదలైంది. తాము చేసిన ప్రచారం ఏ మేరకు ప్రజల్లోకి వెళ్లిందో?నన్న ఆందోళన కనిపిస్తోంది. అత్యంత కీలకమైన సమయాన్ని వృథా చేయకుండా ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. కుల సంఘాల పెద్దలతో తరచుగా టచ్‌లో ఉంటూ.. పరిస్థితి చేజారి పోకుండా జాగ్రత్త పడుతున్నారు. చివరివరకు ఓటర్ల నాడి అంతుచిక్కక పోవడంతో అయోమయానికి గురవుతున్నారు. ఈసారి ఓటర్ల తీర్పు ఏవిధంగా ఉండబోతుందోనన్న చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానంగా త్రిముఖ పోటీ కనిపిస్తోంది. ప్రధానంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే నువ్వా? నేనా? అన్నట్లుగా పోటీ నెలకొంది. ఈసారి 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యనే ప్రధాన పోటీ అన్న చర్చ జరుగుతోంది.

సర్వేలపై ఆరా

ప్రధాన పార్టీల అభ్యర్థులంతా వివిధ రకాల సర్వేలను ఆరా తీస్తూ గెలుపు అంచనాలను వేసుకుంటున్నారు. తమ అనుచరులతో ఓటర్ల మద్దతును తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. జాతీయ రాజకీయాలతో ముడిపడి ఉన్న లోక్‌సభ ఎన్నికలు జాతీయ పార్టీలకే అనుకూలంగా ఉంటాయా? లేదా? ప్రాంతీయ పార్టీలకే పట్టం కడుతారా? అనేది తేలాల్సి ఉంది. ఇన్నాళ్లు నమ్ముకున్న నాయకత్వం తమకే మద్దతుగా నిలుస్తారా? లేక డబ్బు ప్రలోభాల్లో పడి ప్రత్యర్థి పార్టీ వలలో పడిపోతే తమ గెలుపు సంగతి ఏమిటన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్నికల పోలింగ్‌తో అభ్యర్థుల్లో హైటెన్షన్ మొదలైంది. నమ్ముకున్న వారంత ఓటు వేస్తారా? లేదా? అనే సందేహాలు మొదలయ్యాయి. ఈవీఎంలపై ఉన్న తమ గుర్తులను ఏవిధంగా గుర్తు పడుతారో?నన్న అనుమానాలు వారిని వెంటాడుతున్నాయి. ఓట్ల కోసం రూ.కోట్లు కుమ్మరించినా.. గెలుపు అవకాశాలు ఎలా ఉంటాయో?నన్న ఆందోళన లేకపోలేదు. అలాగే ఇది వరకే వెల్లడించిన పలు సర్వేల ప్రభావం ఏమేరకు ఉంటుందో?నన్న సవాలక్ష ప్రశ్నలు అభ్యర్థులను వేధిస్తున్నాయి.

ఓటు వేసేందుకు.. ఇవి తప్పనిసరి!!

ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు 13రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి. ఇందులో ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఎంఎన్ఆర్ ఈజీఏ జాబ్‌కార్డు, ఫొటోతో ఉన్న పోస్టాఫీస్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫొటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తీసుకొని వెళ్లాల్సి ఉంటుంది.



ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది



ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న ఎన్నికల సిబ్బంది




జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న సిబ్బంది

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

● తలమడుగులో మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు : తహసీల్దార్ రాజమోహన్

తలమడుగు, మే 12: ఈనెల 13 జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న తలమడుగు ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మండలంలో 28 గ్రామ పంచాయతీలకు గాను 27,756 మంది ఓటర్లకు గాను 43 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌళిక వసతులు రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు సాయంత్రం 6గంటల వరకు పోలీసు సమయం పెంచడం జరిగిందని ఈ సమయాన్ని ఓటర్లు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అంతేకాకుండా వికలాంగుల ఓటర్ల కోసం వీల్‌చేర్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఫోటో కలిగి ప్రతీఒక్కరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మండలంలో వంద శాతం ఓటు హక్కు జరిపించేందు కు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే మండలంలోని 28 గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి పోలింగ్ బూత్ స్లిప్పు లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పోలింగ్ స్లిప్పులు అందరివారు బీఎల్ఓలను పంచాయతీ కార్యదర్శులను, రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అదేవిధంగా తలమడుగు మండలకేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మోడల్ పోలింగ్ కేంద్రానికి మామిడి తోరణాలు టెంటు బెలూన్లు, ఎండ తగలకుండా ఇతర వసతులను ఏర్పాటు చేశామని పంచాయతీ సెక్రటరీ అశోక్ తెలిపారు.





తలమడుగులో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్)

శాంతిభద్రతలు కాపాడుతూ..

ఎన్నికల విధులను నిర్వహించాలి

● కొమురం భీం ప్రాంగణంలో ఎస్పీ గౌస్‌ఆలం

ఉట్నూర్, మే 12: సోమవారం జరుగున్న పార్లమెంట్ పోలింగ్ కోసం విధులకు హాజరైన పోలీసు అధికారులు సిబ్బంది శాంతి భద్రతలు కాపాడుకుంటూ విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద బందోబస్తుకు వచ్చిన పోలీసులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పోలింగ్ సిబ్బందితో వెళ్తున్న పోలీసులు కావాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ ఈవీఎంలు, వీవీ ప్యాడ్లు,కంట్రోల్ యూనిట్లను కాపాడుకోవాలన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలన్నారు. సోమవారం ఉదయం 6గంటలకు మాక్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటలకు జరిగే పోలింగ్ ప్రక్రియను గమనిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి 12 మంది అభ్యర్థు లు పోటీ పడుతున్నారని, వారితో పాటు మరో 12 మంది అభ్యర్థుల ఏజెంట్లకు పాసులు ఉంటాయని వారు మాత్రం వస్తేనే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు ఆయా పార్టీల నుంచి ఉంటారని మధ్యాహ్నం మూడు వరకు ఏజెంట్లు సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంటుందని, మూడు గంటల తర్వాత ఏజెంట్లను మార్చే అవకాశం ఉండదన్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రంలోకి మార్కర్ పెన్నులు కాని, మొబైల్‌ఫోన్లు కాని, వాటర్‌బాటిళ్లు కాని అనుమతించవద్దన్నారు. దివ్యాంగులు ఎవరైనా వస్తే వారి తరఫున ఒకరిని అనుమతించాలని, ఎవరైనా ఓటర్లు చంటి పిల్లలతో వస్తే వారిని అనుమతించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లోనే ప్రజలు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ విధులకు హాజరవుతున్న పోలింగ్ సిబ్బంది ఎవరుకూడా ఇండ్లకు వెళ్లవద్దని సూచించారు.ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్,సీఐ గండికోట మొగిలి, ఎస్సైలు మనోహర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల విధులపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎస్పీ గౌస్‌ఆలం



అవగాహన కార్యక్రమానికి హాజరైన పోలీసు సిబ్బంది